క్లుప్తంగా

భాస్కరాచారికి జాతీయ పురస్కారం



చిట్యాల : మండల కేంద్రానికి చెందిన శృంగారపు భాస్కరాచారి 'తెలుగు వెలుగు' మహానంది జాతీయ పురస్కారాన్ని బుధవారం అందుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ తెలుగు భాషా సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా బీసీ కమిషన్ మాజీ సభ్యుడు వకులాభరణం కృష్ణమోహన్, బండ కార్తీక, మండల అరుణబాబు, మధుసూదన్, శ్రీనివాసాచార్యులు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. భాస్కరాచారి 30 ఏళ్లుగా జర్నలిస్టు గా పని చేస్తూ సామాజిక సేవలు చేస్తున్నందుకు గాను గుర్తించి ఆయనకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం భాస్కరాచారిని సన్మానించారు.

రాయితీపై పరికరాలు

మల్హర్ : వ్యవసాయ యాంత్రీకరణ పథకం (సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్)లో భాగంగా మహిళా రైతులకు 50 శాతం రాయితీతో మండలానికి 131 పరికరాలు వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోటవేటర్స్, కల్టివేటర్/ కేజ్‌వీల్స్/డిస్క్ హారో 7, బ్యాటరీ స్ప్రేయర్స్ 90, పవర్ ఆపరేటర్స్ స్ప్రేయర్స్ 22, బ్రష్ కట్టర్ 2, వరి గట్లు వేసే మేషిన్ 1, విత్తనం, ఎరువులు వేసే మిషన్ 1, పవర్ టిల్లర్ 1, వరిగడ్డి కట్టే మిషన్ 2 అందుబాటులో ఉన్నాయన్నాని పేర్కొన్నారు. రైతులు అప్లికేషన్ ఫామ్‌తో పాటు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, ట్రాక్టర్‌కు సంబంధించిన వస్తువు కొనుగోలుకు ట్రాక్టర్ ఆర్సీ జిరాక్స్, పాస్‌ఫొటోలను జత చేసి సంబంధిత తాడిచర్ల, కొయ్యూరు రైతువేదిక కార్యాలయంలో ఈనెల 22 లోగా సమర్పించాలని ఆమె సూచించారు.

ఈ-కేవైసీ తప్పనిసరి

మల్హర్ : ఉపాధి హామీ పథకం కింద జాబ్‌కార్డులు కలిగిన ప్రతీ ఒక్కరు ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఉపాధి హామీ ఏపీఓ గిరి హరీశ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో నకిలీ హాజరు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఉపాధి కూలీలు ఈ-కేవైసీ చేసుకోవాలని సూచించారు. మండలవ్యాప్తంగా 10,639 జాబ్ కార్డుదారులకు గాను 10,637 ఆధార్ సీడింగ్ చేయగా 6,122 మంది ఈ కేవైసీ చేయించుకున్నట్లు ఆయన తెలిపారు.

కలాం ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

చిట్యాల : ఏపీజే అబ్దుల్‌కలాం ఇంజనీర్‌గా, రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా దేశానికి ఎన్నో సేవలను అందించారని, ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ప్రిన్సిపాళ్లు మేకల రమేశ్, రాజ్ మహ్మద్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌తో పాటు, వెంకట్రావుపల్లి(సి)లోని కాకతీయ ఉన్నత పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దివంగత మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డి. రమేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సీహెచ్.ప్రసాద్ విద్యార్థును ఉద్దేశిస్తూ మాట్లాడుతూ కలాం భారతదేశానికి చేసిన సేవలను వివరించా రు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మో.. అడుగుకో గుంత

అధ్వానంగా బుట్టాయిగూడెం రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- తాత్కాలిక మరమ్మతులు చేయాలని కోరుతున్న ప్రజలు, వాహనదారులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



తాటిచెట్ల నుంచి బుట్టాయిగూడెం స్తూపం వరకు గుంతలుగా మారిన రోడ్డు

కన్నాయిగూడెం : గుంతలరోడ్లతో ప్రయాణికులు,వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. మండల పరిధిలోని బుట్టాయిగూడెం ప్రధాన రహదారి గుంతలుగా మారడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుట్టాయిగూడెం బస్టాండ్ తాటిచెట్ల నుంచి గ్రామంలోకి వెళ్లే సుమారు కిలోమీటరు మేర మావోయిస్టు స్తూపం వరకు ఉన్న రోడ్డు అడుగుకో గుంతతో దర్శనమిస్తోంది. కాలినడకన రావడానికి సైతం వీలు లేకుండా ప్రమాదకరంగా తయారైంది. మండలంలోనే ప్రధాన గ్రామం కావడంతో పాటు గ్రామంలోకి వెళ్లాలంటే ఈ రోడ్డే ఆధారమైంది. దీంతో ఈ రోడ్డు నుంచి వందల కొద్ది వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రైతులు వ్యవసాయ పనులకు వెళ్లాలన్నా, ప్రయాణించాలన్నా ఈ రోడ్డు గుండానే వెళ్లాల్సి ఉంటుంది. నిత్యం ప్రయాణికులు, వాహనదారులు వెళ్లే రోడ్డు కావడంతో ప్రజలు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు పనులపై వెళ్లి తాటిచెట్ల వద్ద బస్సు దిగి కాలినడకన ఇంటికి వస్తున్న క్రమంలో రాత్రివేళ ప్రమాదాలకు గురవుతున్నారు. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిలిచి వాహనాలు ప్రమాదాలకు గురై ప్రయాణికులు గాయపడుతున్నారు. గతంలో ఈ రోడ్డును బుట్టాయిగూడెం నుంచి సర్వాయి వరకు ఆర్అండ్‌బీ నిధులతో నిర్మించారు. కానీ గ్రామంలోకి అధిక లోడుతో వాహనాలు రావడం, ఏళ్లు గడవడంతో ఆర్అండ్‌బీ అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేయకపోవడంతో రోడ్డంతా ధ్వంసమైందని గ్రామస్తులు చెబుతున్నారు. రోడ్డుకు గ్రామ పంచాయతీ నుంచి కనీసం మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదు

ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి చంద్రయ్య

ములుగు రూరల్ : బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయడంపై రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి గుండబోయిన చంద్రయ్య ఆరోపించారు. బుధవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడంపై నిరసనగా ఈ నెల 18వ తేదీన రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీసీ సామాజిక వర్గాలను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని అన్నారు. బీసీలు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాసరాజన్న, శ్రీనాథ్ కుమార్, జంగిలి సుధాకర్, సూరయ్య, ఐలయ్య, సాంబయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రయ్య

జస్టిస్ గవాయ్‌పై దాడికి నిరసన

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడికి నిరసనగా ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రధాని మోదీ, అమిత్‌షా కనుసన్నల్లో రాజ్యాంగంపై దాడి జరిగిందని ఆరోపించారు. దేశంలో దళితులపై జరుగుతున్న దాడులు ఫాసిస్టు, మతోన్మాద బీజేపీ ప్రభుత్వ కుట్రలో భాగంగా జరుగుతున్నాయని మండిపడ్డారు.

మండల కమిటీ ఎన్నిక



నరిగె రమేశ్, అధ్యక్షుడు



రాజు, ప్రధాన కార్యదర్శి

కన్నాయిగూడెం : స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర (ఎస్టీయూటీఎస్) మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నరిగె రమేష్, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి రాజు, మహిళ మండల ఉపాధ్యక్షులుగా సుమలత ఎన్నికయ్యారు. ఏటూరునాగారం మండల అధ్యక్షుడు వీరభద్రం, అసోసియేట్ అధ్యక్షుడు మడప రాజేందర్ హాజరై ఎన్నికలు నిర్వహించి ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల హక్కులు, విధుల కోసం స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ కమిటీ నిరంతరం పోరాడుతోందన్నారు. సంఘం బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎస్‌బీ నాయుడు, ఎస్టీయూ జిల్లా నాయకులు పోతు రాజశేఖర్, సుమన్, ప్రసాద్ తదితురులు పాల్గొన్నారు

వేతనాలు అందించాలి



మాట్లాడుతున్న ధనుంజయ్

ములుగు రూరల్ : సంచార పశువైద్య సిబ్బందికి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని సంచార పశువైద్య పారావేట్ ధనుంజయ్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో పశుసంవర్ధక శాఖ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మూగ జీవాలకు 1962 ద్వారా వైద్యసేవలు అందజేస్తున్న సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు అందక పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారుతోందన్నారు. 2017వ సంవత్సరం నుంచి 1962 వాహనంలో విధులు నిర్వహిస్తున్న వేతనాల్లో ఎలాంటి ఇంక్రిమెంట్ ఇవ్వలేదని చెప్పారు. చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న సకాలంలో వేతనాలు అందకపోవడం కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వేతనాలను అందించాలని కోరారు. కార్యక్రమంలో కెప్టెన్ రవితేజ, హెల్పర్ శ్యామ్ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

భూపాలపల్లి రూరల్ : ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కేరళకు చెందిన యువ సాఫ్ట్‌వేర్ ఆనంద్‌జీపై లైంగిక వేధింపులకు పాల్పడి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించి ఆర్ఎస్ఎస్ కార్యకర్తల దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ హాజరై మాట్లాడుతూ కొంతమంది ఆర్ఎస్ఎస్ వాదులు ఆనంద్‌జీని మానసికంగా, శారీరకంగా వేదనకు గురిచేసి ఆయనను ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించి అతడి చావుకు కారణమయ్యారన్నారు. ఆర్ఎస్ఎస్ నాయకులపై కేరళ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా నాయకులు ప్రసాద్, అఖిల్, తిలక్, ప్రేమ్ కుమార్, భాస్కర్, రిజ్వాన్, వినోద్, శేఖర్ ,శ్రీకాంత్, సాగర్, రేవంత్, రవీందర్, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై దృష్టి సారించాలి



సమావేశంలో పాల్గొన్న టీపీటీఎఫ్ నాయకులు

ఏటూరునాగారం : ఏజెన్సీ ప్రాంతంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏటూరునాగారం జోనల్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల ఉప్పస్వామి, పల్లె నాగరాజు తెలిపారు. బుధవారం టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు బడుగు రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడారు. సంఘం బలోపేతానికి జోనల్ కమిటీ కన్వీనర్‌గా గుగులోత్ రాందేవ్, కో కన్వీనర్‌గా అబ్బోజు రాజేంద్రచారిని నియమించినట్లు తెలిపారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న టీపీటీఎఫ్ గౌరవ అధ్యక్షుడు హట్కార్ సమ్మయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను పాఠశాలల పర్యవేక్షణ అధికారులుగా నియమించడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూక్య సారంగపాణి, ఉపాధ్యాయ దర్శిని సంపాదక సభ్యులు వి.దిలీప్, జిల్లా నాయకులు శ్యామ్ సుందర్, మండల నాయకులు టి.రామకృష్ణ, సతీష్, జాకీర్ అలీ, పాల్గొన్నారు.

క్వారీల నిర్వహణకు పెసా గ్రామసభ



మొర్రివానిగూడెంలో నిర్వహించిన పీసా గ్రామసభలో పాల్గొన్న అధికారులు

వెంకటాపురం(కె) : మండలంలోని మొర్రివానిగూడెం, అబ్బాయిగూడెం, ఒంటిచింతగూడెం గ్రామాల్లో ఇసుక క్వారీల నిర్వహణకు బుధవారం అధికారులు పెసా గ్రామసభలు నిర్వహించారు. ఇసుక క్వారీల నిర్వహణ సొసైటీలను ఎంపీడీఓ పొదిళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొర్రివానిగూడెం క్వారీని కొమురం భీమ్ సొసైటీ, అబ్బాయిగూడెం క్వారీ శ్రీలక్ష్మీదేవి సొసైటీ, ఎదిరలోని ఒంటిచింతగూడెం క్వారీని ముత్యాలమ్మ సొసైటీలకు సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెసా జిల్లా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, మండల పంచాయతీ అధికారి ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడవచ్చు



సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ప్రణీత్‌కుమార్



ఏటూరునాగారంలోని చిన్నబోయినపల్లి ఆశ్రమ పాఠశాలలో..

- వైద్యాధికారులు ప్రణీత్‌కుమార్, అన్మిషా

ఏటూరునాగారం : ఎవరికైనా అకస్మాత్తుగా గుండె నొప్పి వస్తే అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేందుకు సీపీఆర్ (కార్డియో పల్మనరీ రెసస్కిటేషన్) పై అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారులు ప్రణీత్‌కుమార్, అన్మిషా సూచించారు. బుధవారం మండలంలోని చిన్నబోయినపల్లి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో, దొడ్ల కొత్తూరు గ్రామంలో విద్యార్థులకు గుండె నొప్పి వస్తే ఎలాంటి ప్రాథమిక చికిత్స చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుండెలోని రక్తనాళాల్లో కొవ్వు, ఇతర వ్యర్థాలు గడ్డ కట్టినప్పుడు రక్తం సరఫరా అందకా తీవ్ర నొప్పి వస్తోందన్నారు. అదే సమయంలో స్పందించి సీపీఆర్ చేసి దగ్గరగా ఉన్న ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. సహాయం అందే వరకు లేదా వ్యక్తి మళ్లీ శ్వాస తీసుకోవడం ప్రారంభించే వరకు ఈ ప్రక్రియను కొనసాగించాలని అన్నారు. పొగాకు, వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, హెల్త్ ఎడ్యుకేషన్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, సమ్మక్క, హెల్త్ ఎడ్యుకేటర్ సుజాత, హెల్త్ అసిస్టెంట్ పుణ్యవతి, ఆశ కార్యకర్తలు సునీత, రమ, సరస్వతి, లక్ష్మీకాంత, భవాని, సరిత పాల్గొన్నారు. అలాగే పుట్టిన బిడ్డ నుంచి 6 సంవత్సరాల వరకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని డాక్టర్ అన్మిషా అన్నారు. మండల కేంద్రంలోని సబ్‌సెంటర్‌లో టీకాలను ఆమె పర్యవేక్షించారు.



టీకాలను పర్యవేక్షిస్తున్న డాక్టర్ అన్మిషా

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శ్యాంరావు



ములుగు రూరల్: జేడీ మల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ తాత్కాలిక మండల అధ్యక్షుడిగా ల్యాదె శ్యాంరావును నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం శ్యాంరావును స్థానిక కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్యాంరావు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థినులు ఆంగ్లంపై పట్టు సాధించాలి

- ఇన్‌చార్జ్ ఎంఈఓ శ్రీనివాస్



శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంఈఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు

ఎస్ఎస్‌తాడ్వాయి : విద్యార్థినులు ఆంగ్లభాషపై పట్టు సాధించాలని ఇన్‌చార్జ్ ఎంఈఓ శ్రీనివాస్ సూచించారు. బుధవారం మండలంలోని ఊరట్టం తెలంగాణ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు ఆంగ్ల భాషపై ప్రావీణ్యంపై పీజీ హెచ్‌ఎం కల్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు డాక్టర్ మైపతి సంతోష్ వర్క్‌షాప్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఇన్‌చార్జ్ ఎంఈఓ శ్రీనివాస్ హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆంగ్లంపై పట్టు సాధిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఉన్నత చదువులు ఆంగ్లంలో ఉంటాయని నేటి ప్రపంచంలో అభివృద్ధి చెందాలంటే ఆంగ్ల భాష తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. అనంతరం హెచ్‌ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇలాంటి వర్క్‌షాప్‌ల ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు నూతన విద్యాలక్ష్యాలు అమలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కల్తీ శ్రీనివాస్, ఐటీడీఏ జీసీడీఓ సుగుణ మాట్లాడుతూ ఉపాధ్యాయ కేంద్రీకృత అభ్యసనం నుంచి విద్యార్థి కేంద్రీకృత విద్యాబోధనతో మంచి ఫలితాలు సాధించడం సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, సంతోష్, రాంచందర్, లక్ష్మి, నిర్మలాదేవి, సమ్మయ్య, లక్ష్మి, నారాయణ, అరుణ, రమణ, వెంకటరమణ, సరిత, స్వప్న, హన్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయండి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్

ములుగు రూరల్ : కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరాటాలతో సాధించుకున్న 44కార్మిక చట్టాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించారని విమర్శించారు. కార్మికుల హక్కులను రక్షించుకోవడానికి, కనీస వేతనాలు సాధించుకోవడానికి సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గానికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోర్టు తీర్పు ఇచ్చిన అమలు చేయడం లేదని ఆరోపించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. అనంతరం ఏఐటీయూసీ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెద్దకాసు వినోద్, ప్రధాన కార్యదర్శిగా గుంజ శ్రీనివాస్‌తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు బండి నర్సయ్య, రమ, కొమురయ్య, వీరన్న, శ్రవన్, శ్రీనివాస్, అజిత, సంధ్య, లలిత, సమత, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి



పశువులకు టీకా వేస్తున్న డాక్టర్ రజిత

మంగపేట : రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని తిమ్మంపేట పశు వైద్యాధికారి రజిత సూచించారు. మండలంలోని తిమ్మంపేటలో డాక్టర్ రజిత ఆధ్వర్యంలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 156 ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు చెప్పారు. గాలికుంటు వ్యాధి సమగ్రంగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నవంబర్ 14వ తేదీవరకు నిర్వహిస్తోందన్నారు. పాడి రైతులు తమ పశువులకు 4నెలల వయసు ఉన్న దూడలకు సైతం తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో రైతులు దంతనపల్లి వెంకటేశ్వర్లు, అప్పని సతీష్, ఆక మురహరి, చిలకమర్తి మల్లయ్య, ప్రైవేట్ వ్యాక్సినేటర్ శ్రీను పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



ఏటూరునాగారం: ఆర్థికసాయం, బియ్యం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఏటూరునాగారం : మండల కేంద్రానికి చెందిన జనగ నగేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ద్వారా బీఆర్ఎస్ నాయకులు బుధవారం బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. నగదుతోపాటు బియ్యం అందజేసి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఖాజాపాషా, తాడూరి రఘు, సప్పిడి రాంనర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, వావిలాల పోషయ్య, బట్టు రమేష్, ముత్తయ్య, దేపాక శ్రీరామ్, దడిగల లక్ష్మణ్, వావిలాల రామ్ నర్సయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల పరామర్శ

కన్నాయిగూడెం : మండలంలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి గంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా బుధవారం బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, గంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ కావిరి పద్మ, బీఆర్ఎస్ నాయకులు కావిరి చిన్నకృష్ణ, బక్కయ్య, కొండగొర్ల వెంకటయ్య, కుమ్మరి నర్సింహారావు, జనగం లక్ష్మీపతి, సునార్కని వెంకటయ్య, కుమ్మరి నాగరాజు, సత్యం , అంకులు తదితరులు పాల్గొన్నారు



ఎస్ఎస్‌తాడ్వాయిలో..

బాధితులకు అండగా ఉంటాం..

ఎస్ఎస్‌తాడ్వాయి : బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆదివాసీ విద్యార్థి రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కామారానికి చెందిన అంగన్‌వాడీ హెల్పర్ చర్ప అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా బుధవారం బాధిత కుటుంబాన్ని విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పాయం కోటేశ్వర్ రావు, ఆదివాసీ నాయకులు పరామర్శించారు. 50 కిలోల బియ్యం, ఆర్థికసాయం అందజేశారు. మండల అధ్యక్షుడు మోకాళ్ల వెంకటేశ్, నాయకులు ఇర్ప ప్రవీణ్, దిలీప్ పాల్గొన్నారు.



కన్నాయిగూడెం: బియ్యం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు